అన్నదానం

ప్రొద్దుటూరు : స్థానిక 39వ వార్డులో అమ్మ హెల్పింగ్ హ్యాండ్ కువైట్ వారి ఆధ్వర్యంలో వికసిత ఫౌండేషన్ సహకారంతో శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వికసిత ఫౌండేషన్ చైర్‌పర్సన్ శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ రమణ నాయుడు, వెంకటేశ్వరిల కుమారుడు ఆదిత్య నాయుడు నాలుగో పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేశారని తెలిపారు.

రేపు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కాశినాయన : మండలంలోని వరికుంట్ల సచివాలయంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మైథిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ వైద్యశిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మాదిగల మహాసభను జయప్రదం చేయండి

బద్వేలు అర్బన్ : నవంబర్ 7న హైదరాబాద్‌లో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జి జీ.నరసింహులు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాసభ జయప్రదం కోరుతూ ఈనెల 18న అట్లూరు నుంచి కలసపాడు వరకు బైక్‌ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు ఎస్.దేవానందం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బి.రంగనాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జిబిషన్‌కు వచ్చే వారికి ప్రవేశం పూర్తిగా ఉచితమని, ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన «అండర్ వాటర్ ఫిష్ టన్నెల్» ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు.

రేపు పెద్దగురువళూరులో ప్రభుత్వ భవనాల ప్రారంభం

చాపాడు : మండలంలోని పెద్దగురువళూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను సోమవారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు తెలిపారు. ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అతిథిగా హాజరై రైతు భరోసా, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించనున్నారని, ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

శరన్నవరాత్రులకు ఆలయాలు ముస్తాబు

నేటి నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం

బద్వేలు అర్బన్ : దసరా పండుగ సందర్భంగా ఉత్సవాలకు పట్టణంలోని పలు ఆలయాలు ముస్తాబయ్యాయి. ఇప్పటికే ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించడంతో పాటు నాలుగురోడ్ల కూడలి సమీపంలో, గాంధీ బొమ్మ సర్కిల్ సమీపంలో భారీ లైటింగ్ దేవతామూర్తుల కటౌట్‌లను ఏర్పాటుచేశారు. అయా ఆలయాలలో నేటి(ఆదివారం) నుంచి 9 రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా పట్టణంలోని అమ్మవారిశాలవీధిలోని వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఆర్యవైశ్య వర్తక సంఘం వారు ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. అలాగే పట్టణంలోని కోదండరామాలయం, మహాలక్ష్మీ ఆలయం, పోలీసుస్టేషన్ ఆవరణలోని కనకదుర్గ ఆలయం, వీరభద్రస్వామి ఆలయాలలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.

ఆహ్వానపత్రికలు విడుదల

స్థానిక పోరుమామిళ్ళ రోడ్డులోని వీరభద్రస్వామి ఆలయ ఆవరణలో దసరా ఉత్సవాల ఆహ్వానపత్రికలను ఆలయ కమిటీ సభ్యులు శనివారం విడుదల చేశారు. దేవస్థానం శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్‌కుమార్, అధ్యక్షుడు దేవతిసురేంద్ర, ఉపాధ్యక్షుడు వడ్లపూటి నాగభూషణంలు తెలిపారు.

కలసపాడు : స్థానిక అమ్మవారిశాలలో నేటి నుంచి 24వ తేదీ వరకు దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు మలిపెద్దు నాగరాజ తెలిపారు. 15న బాలత్రిపురసుందరిదేవిగా, 16న గాయత్రిదేవిగా, 17న అన్నపూర్ణాదేవిగా, 18న పార్వతిదేవిగా, 19న శ్రీదేవి వనవిహారిణిదేవిగా, 20న సరస్వతిదేవిగా, 21న ధనలక్ష్మీదేవిగా, 22న మహిషాసురమర్దినిదేవిగా, 23న భవానీదేవిగా, 24న విజయలక్ష్మీదేవిగా అమ్మవారు దర్శనమివ్వనున్నట్లు ఆయన తెలిపారు.

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలోని శ్రీ మత్యన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆర్యవైశ్యసభ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆదివారం నుంచి 10 రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని అధ్యక్షుడు బన్నూరు క్రిష్ణమూర్తి, కార్యదర్శి పబ్బతి నాగేశ్వరరావు, కోశాధికారి బింగి సుధాకర్ తెలిపారు. అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అలంకారంలో భక్తులకు దర్శమిస్తారు. 15న రాజరాజేశ్వరిదేవి, 16న శ్రీ భవానీదేవి, 17న శారదాదేవి, 18న అన్నపూర్ణదేవి, 19న శ్రీదేవి వనవిహారిణి తోట ఉత్సవం, 20న శ్రీ ధనలక్ష్మీదేవి, 21న శ్రీ సరస్వతీదేవి, 22న మహిషాసురమర్దినిదేవి, 23న గాయత్రీదేవి, 24న విజయలక్ష్మీదేవి అలంకరణలో భక్తులను ఆశీర్వదిస్తారు. 24న అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తారు.



అమ్మవారిశాల వీధిలో ఏర్పాటుచేసిన పందిళ్లు

బి.కోడూరు : మండలంలోని సగిలేరు ఒడ్డున వెలసిన దుర్గాంబదేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలను ఆదివారం నుండి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నుండి 21వ తేదీ వరకు హరిభజనలు ఉంటాయన్నారు. 22వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు న్యూ కేటగిరి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి 9:30 గంటలకు గొడ్లవీడు శ్రీహరిచందన కోలాట బృందం, మేకవారిపల్లె బాబు కోలాట బృందం వారిచే పర్ణశాల డెకరేషన్‌తో గొప్ప కోలాటభజన కార్యక్రమం ఉంటుందన్నారు. 23వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు సీనియర్ విభాగము బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 గంటలకు పలుగురాళ్ళపల్లె శ్రీగణేష్ కోలాట బృందం, బి.కోడూరు శ్రీకోదండరామ భజన బృందం వారిచే కోలాటం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు శ్రీదుర్గాంబదేవి లడ్డు వేలంపాట, వెండి కలిశంచెంబు వేలంపాట జరుగుతుందన్నారు.

రాజుపాళెం : రాజుపాళెంలోని కొత్తకొట్టాలలోని అంకాళమ్మ నగర్‌లో వెలసిన అంకాళమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 15వ తేదీ నుంచి 23 వరకు అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి రోజుకో రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే రాత్రివేళల్లో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 22న ఆదివారం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఆదివారం రాత్రి బొమ్మ దున్నపోతును బలి ఇవ్వనున్నారు. ముందుగా గ్రామంలో బొమ్మ దున్నపోతును గ్రామోత్సవం నిర్వహించనున్నారు. దసరా పండుగ రోజున 23న సాయంత్రం సెమీ దర్శనం, గ్రామోత్సవంతో ముగియనుంది.

సాగునీటి ప్రాజెక్టులపై 18న రాష్ట్ర సదస్సు

మైదుకూరు : సాగునీటి ప్రాజెక్టులపై ఈనెల 18న కడపలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు కోరారు. మైదుకూరులో శనివారం సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను సీపీఐ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్.నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల పునఃపంపిణీపై కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, సీమ ప్రాజెక్టులపై చర్చ అనే అంశాలపై ఈనెల 18న కడపలోని వైఎస్సార్ ఆడిటోరియంలో రాష్ట్ర సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు నియోజకవర్గంలోని సీపీఐ శ్రేణులు, రైతు సంఘం నాయకులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు, నీటి పారుదల నిపుణులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి.శ్రీరాములు, ఏవీ శివరామ్, ఎస్.షావలి, బి.పీరయ్య, టీవీ శ్రీనివాసులు, చిలుంగారి పెద్దపుల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కడపలో ప్రజాదర్బార్

కడప కార్పొరేషన్ : కడప నగరంలో పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. శనివారం రవీంద్రనగర్‌లోని యూఎస్ ఫంక్షన్ హాలులో వక్ఫ్ బోర్డు చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, 'స్పందన', 'గడప గడపకు మన ప్రభుత్వం', జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలన్నీ ప్రజా సమస్యలు తీర్చేందుకేనని తెలిపారు. డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

















17న రేకలకుంటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

బ్రహ్మంగారిమఠం : మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో చివరిగా ఉన్న రేకులకుంట 1 గ్రామ సచివాలయం పరిధిలోని రేకలకుంట, బాగాధిపల్లె, బాలాజీనగర్, ఎస్.గొల్లపల్లె గ్రామాల్లో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

రుణాలను ఎప్పుడు చెల్లిస్తారు

పోరుమామిళ్ల : ఉపాధ్యాయుల పీఎఫ్, ఏపీజీఎల్ఐసీ రుణాలను ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి శనివారం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన జోన్ విస్తృత సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. పీఎఫ్, ఏపీజీఎల్ఐసీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకుని నెలల తరబడి ఎదురు చూస్తున్నా ఇంకా జాప్యం జరుగుతున్నదన్నారు. సీపీఎస్ స్థానంలో తెచ్చిన జీపీఎస్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. 2023 జులై నుంచి మధ్యంతరభృతి ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆయన కోరారు. 117 జీఓ రద్దు చేయాలన్నారు. సమావేశంలో పోరుమామిళ్ల జోన్‌లోని 5 మండలాల నాయకులు పాల్గొన్నారు. అలాగే ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రాంతీయ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు బాలరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అత్యవసరాల కొరకు పొదుపు చేసుకున్న సొమ్మును, ఈనెలాఖరులోగా పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఖజానా కార్యాలయాల ముట్టడి తప్పదన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లెలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భాద్రపద మాసం 5వ చివరి శనివారం మాలఅమావాస్య సందర్భంగా వేకువజాము నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల దర్శనార్థం స్వామివారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు. ఆలయ పూజారి పెంచలయ్యస్వామి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

రేపు గురప్పస్వామి దేవస్థాన తలనీలాల వేలం

పోరుమామిళ్ల : మండలంలోని శ్రీ మద్దిమాను గురప్పస్వామి దేవస్థాన తలనీలాల వేలం 16న ఉదయం 10 గంటలకు జరుగుతుందని దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి నరసయ్య, ఆలయ చైర్మన్ సాయిప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ వేలంలో పాల్గొనువారు రూ.లక్ష డిపాజిట్ చెల్లించాలన్నారు. వంటపాత్రలు, షామియానాల బాడుగకు వేలం పాట జరుగుతుందని, రూ.25 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

శ్మశానవాటికకు ఇబ్బంది లేకుండా చూస్తాం

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో గల ఎస్టీకాలనీ శ్మశానవాటికలో గుంతలు తీయకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. 29వ వార్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బైపాస్‌రోడ్డు నిర్మాణం కోసం శ్మశానవాటికలో గుంతలు తీస్తున్న విషయాన్ని స్థానిక ప్రజలు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.4/620, 1వ అంతస్తు, గాంధీరోడ్డు, ప్రొద్దుటూరు - 516360,కడప జిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియ జేయడ మైనది. బ్రాంచ్‌కార్యాలయం: ప్రొద్దుటూరు (ఇకపై కంపెనీ / లెండర్‌గా పరిగణించబడును.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీ ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.13.10.2023న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1)ఎస్.గంగాధర్‌రెడ్డి, తండ్రి ఎస్.గంగిరెడ్డి, డి.నెం.3/532-1, వై.ఎం.ఆర్.కాలనీ, ప్రొద్దుటూరు, కడప జిల్లా
2) కె.కవిత, భర్త ఎస్.గంగాధర్‌రెడ్డి, డి.నెం.3/532-1, వైఎంఆర్‌కాలనీ, ప్రొద్దుటూరు, కడప జిల్లా
3) కె.ప్రభాకర్‌రెడ్డి, తండ్రి కె.మునిరెడ్డి డి.నెం.9/333-ఎ, శ్రీనివాసులు నగర్, ప్రొద్దుటూరు, కడప జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.2,70,86,687 (రెండు కోట్ల డెబ్బై లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)
రుణ ఖాతా నెంబరు : PRDTRTF1212280015
డిమాండ్ నోటీసు తేది: 28.07.2023

స్థిరాస్తుల వివరములు:-

కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, గోపవరం పంచాయతీ, పొట్టిపాడు రోడ్డు, ప్రొద్దుటూరు కాల్వకట్ట గ్రామలెక్కదాఖలా సర్వేనెం.250, ప్లాటు నెం. 4,5,6 లోని డి.నెం.17/230 గల ఆర్.సి.సి. మరియు ఎసిసి బిల్డింగ్. స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 228 లింకులు లేదా 45.828మీ. ఉత్తరం నుండి దక్షిణం: ఉత్తరంవైనున్న రోడ్డులో 1/2 భాగం వాటాతో సహా 132లింకులు లేదా 26.532 చ.అ. ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్, 1200 చ.అ. ఆర్.సి.సి. ఫస్ట్ ఫ్లోర్, మరియు 2775 ఎ.సిసి ఫస్ట్ ఫ్లోరు, వరండా, ద్వారాములు, గవాక్షులు, కిటికీలు, ఎలక్ట్రికల్ వైరింగ్ మీటర్, బోరు బావి, వాటర్ ట్యాప్ కనెక్షన్ అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా. హద్దులు: తూర్పు: యద్దుల నారాయణరెడ్డి మరియు యద్దుల సుబ్బారెడ్డి భూమి , పడమర: దానిరెడ్డి సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం 36 లింకుల వెడల్పుగల జాయింట్ రోడ్డు, దక్షిణం: యట్టపు బయ్యపురెడ్డి భూమి

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

తేది: 13.10.2023 | సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: కడప జోనల్‌కార్యాలయం | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

